హలో.. కులకర్ణి.. ఆరోగ్యమెట్లున్నది..?

- బ్రెయిన్‌స్ట్రోక్‌తో చికిత్సపొందుతున్న కార్యకర్తకు ఫోన్‌లో కేసీఆర్ పరామర్శ
- చికిత్స ఖర్చులు భరిస్తానని భరోసా

హైదరాబాద్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): 'హలో కులకర్ణి.. ఆరోగ్యమెట్లున్నది..? ఏం బాధపడకు.. ధైర్యంగా ఉండు.. దవాఖాన ఖర్చులన్నీ నేనే భరిస్తా..' అంటూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖ ర్‌రావు పార్టీ కార్యకర్తకు భరోసా ఇచ్చారు. ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై హైదరాబాద్‌లోని ఒక దవాఖానలో చికిత్సపొందుతున్న ధరణి కులకర్ణిని పార్టీ అధినేత ఆదేశాల మేరకు మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ బుధవారం పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కులకర్ణితో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. చికిత్స ఖర్చులను తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. కాగా, పార్టీ అధినేత కేసీఆరే స్వయంగా ఫోన్ చేయడంతో కులకర్ణి, ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు.

శాటిలైట్ డాటా సేకరణలో హైడ్రా

46 ఏండ్ల డేటాతో కబ్జాలను గుర్తించే పనిలో అధికారులు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో మరిన్ని పేదల ఇండ్లపై హైడ్రా బుల్డోజర్‌తో దాడి చేయనున్నట్టు సమాచారం. 46 ఏండ్ల నుంచి నిర్మాణాలపై హైడ్రా ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇండ్లలో నివాసం ఉండే వారిపై హైడ్రా చర్యలు తీసుకోబోదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల వెల్లడించారు. బుధవారం ముఖ్యమంత్రి అక్రమణదారులను ఎట్టి పరిస్థితులలోను వదలమని, కోర్టుకు వెళ్లినా తాము స్టే తెచ్చి కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైడ్రా పరిధిలోని చెరువుల మ్యాప్‌లను ఎన్ఆర్ఎస్‌సీ నుంచి సేకరిస్తున్నట్టు వెల్లడించారు. 1979 నుంచి 2023 వరకు చెరువులు ఎలా ఉన్నాయనే విషయాలను విశ్లేషిస్తున్నారు. శాటిలైట్ ఆధారంగా ఎన్ఆర్ఎస్‌సీ(నేషనల్ రిమోంట్ సెన్సార్ సెంటర్) చెరువులకు సంబంధించిన చిత్రాలు తీస్తున్నది. హైడ్రా దీనినే పరిగణలోకి తీసుకుని కూల్చివేతలు చేసేందుకు సన్నాహాలు చేస్తారని చర్చ మొదలయ్యింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు దీనికి తోడయ్యాయి. దీంతో 46 ఏండ్ల నుంచి ప్రభుత్వ అనుమతులు తీసుకొని, తీసుకోకుండా చెరువులు, కుంటలు, నాలాల పక్కన ఇండ్లు నిర్మించుకున్న పేదలలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

ఏదీ ప్రామాణికం...?

1979 నుంచి హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతూ ఔటర్ లోపల దాదాపు విస్తరించింది. హైడ్రా పరిధిలో వెయ్యికిపై చెరువులు, కుంటలు ఉంటాయి. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ విభాగాలు తయారు చేసిన మ్యాప్‌లు, 46 ఏండ్ల ఎన్ఆర్ఎస్‌సీతో పోల్చుకొని చెరువులకు సంబంధించిన డైరెక్టరీని హైడ్రా తయారు చేస్తున్నది. ఎన్ఆర్ఎస్‌సీ, మూడు ప్రభుత్వ విభాగాలు రూపొందించిన మ్యాప్‌లకు చాలావరకు పొంతనలేవు. చాలామంది పేదలు చెరువులు, కుంటల పక్కన తెలిసీతెలియక ఏండ్ల క్రితమే ప్లాట్లు కొని ఇండ్లు నిర్మించుకున్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల నుంచి అనుమతులు తీసుకున్నా.. అవి చెల్లవని ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో ఇండ్లు ఎప్పుడు కట్టినా కూల్చేస్తామనే సంకేతాలు ప్రభుత్వం నుంచి వెళ్తుండడంతో పేదలు బిక్కు బిక్కుమంటూ బతుకు సాగిస్తున్నారు. ప్రజలలో జరుగుతున్న చర్చపై హైడ్రా కమిషనర్‌తో 'నమస్తే తెలంగాణ' మాట్లాడేందుకు ప్రయత్నిస్తే ఆయన అందుబాటులోకి రాలేదు.

గర్భిణిగా మహిళ డ్రామా

ప్రసవం కోసం వచ్చి డాక్టర్లకే బురిడీ

జనగామ రూరల్, సెప్టెంబర్ 11: తొమ్మిది నెలల గర్భిణినంటూ కుటుంబసభ్యులతోపాటు డాక్టర్లను బురిడీ కొట్టించిన ఘటన జనగామ ఎంసీహెచ్‌లో బుధవారం చోటుచేసుకున్నది. కొడకండ్ల మండలం మొండ్రాయి తండాకు చెందిన ఓ వివాహిత పురిటి నొప్పులు వస్తున్నాయంటూ కుటుంబసభ్యులకు తెలిపింది. జనగామ మండలం పసరమడ్ల శివారు చంపక్ హిల్స్‌లో ఉన్న మాతాశిశు దవాఖానకు తరలించారు. పరీక్షల కోసం డాక్టర్లు పిలవగా బాత్‌రూం వెళ్తానని చెప్పి అరగంటపాటు అందులోనే ఉండి తర్వాత బయటికి వచ్చింది. బాత్రుంలోనే అబార్షన్ అయిందని, పుట్టినబాబు డ్రైనేజీలో పడిపోయాడని తెలిపింది. కంగుతిన్న డాక్టర్లు ఎంత వెతికినా అలాంటి ఆనవాళ్లు కనబడలేదు. అనుమానంతో వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు సదరు మహిళ గర్భిణి కాదని తేల్చడంతో అందరూ అవాక్కయ్యారు.

వరంగల్‌లో గణపతి లడ్డూ@2100 కిలోలు

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని పాపయ్యపేట కమాన్ గణపతి వద్ద పెట్టిన భారీ లడ్డూ రికార్డు సృష్టించింది. 2100 కిలోల లడ్డూ ప్రసాదాన్ని డోసైల్ డెలివరీ సర్వీసెస్ వారు సమర్పించారు. నిమజ్జనం రోజు తమ కంపెనీ యాప్ డౌన్లోడ్ ద్వారా బుక్ చేసుకున్న భక్తుల ఇంటికి వెళ్లి ఫ్రీగా లడ్డూ ప్రసాదాన్ని ఇస్తామని చెప్పారు. -మట్టెవాడ

'మేడిగడ్డ'లో వరద ప్రవాహ పరీక్షలు షురూ

బోటు సాయంతో ఏడీసీపీ పరికరంతో నిపుణుల టెస్టింగ్

మహదేవపూర్, సెప్టెంబర్ 11: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్‌లో ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) సూచనల మేరకు బుధవారం వరద ప్రవాహ అంచనా పరీక్షలు మొదలయ్యాయి. పుణెకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ సంపత్, నాగరాజు ఆధ్వర్యంలో ఏడీసీపీ (అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొఫెల్లర్) పరికరాన్ని బోటుకు అమర్చి బరాజ్‌లోని అప్‌స్ట్రీమ్‌లో భారీ నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి వరద ప్రవాహం అంచనా కోసం పరీక్షలు చేపట్టారు. బరాజ్ వద్ద వరద ప్రవాహం మంగళవారం 4,06,510 క్యూసెక్కులు ఉండగా, బుధవారం 3,62,690 క్యూసెక్కులకు పెరిగింది. వరద ప్రవాహాన్ని నిపుణుల బృందం పరీక్షించింది. రిపోర్ట్‌ను పుణేలోని పీడబ్ల్యూపీఆర్‌సీకి అందజేయనున్నారు.

శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్సీ సిరికొండ

గెజిట్ విడుదల చేసిన శాసనసభ కార్యదర్శి

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని గుర్తిస్తున్నట్టుగా శాసనసభ కార్యదర్శి వీ నర్సింహాచార్యులు గెజిట్ విడుదల చేశారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని శాసనమండలిలో తమ పార్టీ నేతగా ఎంపిక చేశామని, ఇందుకు సంబంధించిన లాంఛనాలు పూర్తిచేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత నెలలో శాసనసభ కార్యదర్శికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఆ లేఖను పరిగణనలోకి తీసుకొని బుధవారం శాసనసభ కార్యదర్శి గెజిట్ విడుదల చేశారు.

కొత్త ఎస్ఈసీ ఎవరు?

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తరుణంలో కీలకమైన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకంపై ఉత్కంఠ నెలకొన్నది. ప్రస్తుత కమిషనర్ పార్థసారథి పదవీ కాలం ఈనెల 8వ తేదీతో ముగిసింది. ఆయనను మరో సంవత్సరం కొనసాగించే అవకాశం ఉన్నా.. ఫైల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఇంతవరకు సంతకం చేయలేదు. దీంతో ఆయనను కొనసాగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పార్థసారథి కేవలం నాలుగేండ్లు మాత్రమే పదవిలో కొనసాగారు. వాస్తవంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలం ఐదు సంవత్సరాలు. పంచాయతీరాజ్ చట్టంలోనూ అదే పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్‌గా ముఖ్యకార్యదర్శి లేదా అంత కంటే ఎక్కువ హోదాలో పనిచేసిన ఐఏఎస్ అధికారిని నియమించాల్సి ఉంటుంది. హైకోర్టు జడ్జి స్థాయికి సమానమైన కమిషనర్ పదవికి జడ్జికి వర్తించే నిబంధనలన్నీ వర్తిస్తాయి. 65 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారిని ఎంపిక చేయాలి. ఈ కోణంలో కొత్త ఎన్నికల కమిషనర్ కోసం అన్వేషణ ప్రారంభమైందని తెలిసింది.

'కాంగ్రెసోళ్లు మా ఇజ్జత్ తీస్తండ్రు'

- మాకెవ్వరూ పైసలియ్యలే..
- సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ నాయకుల పోస్టుపై బాధితుల ఆగ్రహం

రామడుగు, సెప్టెంబర్11: సాయం చేయకుండా చేసినట్లు ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ నేతల తీరుపై బాధిత కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాలకు చెందిన గోవింద్ దుబాయిలో అనారోగ్యానికి గురైతే, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సాయం అందించారని మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన గోవింద్ సోదరుడు శంకర్ బుధవారం పెట్టిన వాయిస్ రికార్డు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. 'చెయ్యని సాయానికి మా ఇజ్జత్ తీసుకుంట కాంగ్రెసోళ్లు గ్రూపుల్లో పోస్టులు పెట్టిండ్రు. మాకు ఏ ఎమ్మెల్యే, ఏ నాయకుడూ పైసలివ్వలే. మా అన్న దుబాయ్‌లో షుగర్ వ్యాధితో బాధపడుతుండగా, అక్కడే పనిజేసే మా తమ్ముడు అధికారుల చుట్టూ తిరిగితే, అక్కడి దవాఖానలో పనిచేసే ఆంధ్రా డాక్టర్ మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వడంతో మా సొంత పైసల్తోని మా అన్న ఇంటికి జేరిండు.' అంటూ వాయిస్ రికార్డు పెట్టారు.

ఎమ్మెల్యే సత్యం సహాయం అందించినట్టు సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ నాయకులు పెట్టిన పోస్టు

కౌలు రైతు ఆత్మహత్య

- పంట పెట్టుబడికి 8 లక్షల అప్పు
- అప్పుల బాధలు భరించలేక చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం
- సిద్దిపేట జిల్లా తొగుట మండలంలో విషాదం

స్వామి (ఫైల్)

తొగుట, సెప్టెంబర్ 11: అప్పుల బాధలు భరించలేక ఓ కౌలు రైతు తనువు చాలించాడు. ఈ ఘటన బుధవారం సిద్దిపేట జిల్లా తొగుట మండలం కన్గల్ గ్రామంలో చోటుచేసుకుంది. దొమ్మాట స్వామి (35) కన్గల్ గ్రామానికి చెందిన పెద్దమాతర మల్లయ్య వద్ద మూడెకరాల భూమి కౌలుకు తీసుకుని ఐదేండ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. ఆశించిన దిగుబడి రాక నష్టాలపాలయ్యాడు. దీంతో తెచ్చిన పెట్టుబడులు మీదపడి రూ.8 లక్షల వరకు అప్పులయ్యాయి. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు పెరగడంతో మనస్తాపం చెందాడు. వాటిని తీర్చే దారి కనిపించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం కౌలు చేస్తున్న పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు ఒడిగట్టాడు. మృతుడికి భార్య దొమ్మాట లావణ్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై వీ రవికాంతారావు తెలిపారు.

విద్యుత్తు షాక్‌తో యువ రైతు మృతి

గాంధారి, సెప్టెంబర్ 11: ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్‌తో ఓ యువ రైతు మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జాల్ గ్రామంలో బుధవారం చోటుచేసుకున్నది. గుర్జాల్ గ్రామానికి చెందిన అమర్లబండ దేవేందర్‌రావు(35) బుధవారం ఉదయం తన చేనులోని పత్తిపంటకు పురుగుల మందును పిచికారీ చేయడానికి వెళ్లాడు. బోరుమోటర్ నడవకపోవడంతో పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్తు తీగ తెగిపోవడంతో దానిని ఓ కర్రతో సరిచేస్తుండగా షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లావణ్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	75012009	జయంతి బాబూరావు మొంగమ్	13-02-24	3015000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
2	75014280	జయంతి బాబూరావు మొంగమ్	14-02-24	2219000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
3	74043301	అబ్దుల్ ఖలీద్	08-03-23	115000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
4	73274724	జెట్టి గంగాధర్	14-10-21	70000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
5	74170150	గడ్డంశెట్టి సుధీర్	05-05-23	50000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
6	73695672	మైలారం వెంకటేష్	06-09-22	112000	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
7	73081391	పెద్దింటి సుభాష్	16-06-21	159000	0045-చందానగర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
8	73091392	నునావత్ సురేశ్ బాబు	22-06-21	420000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
9	73594892	కణిపే బ్రినాడ్	01-07-22	27000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
10	74471645	పి హరిత	21-08-23	214000	0126-కాప్రా-సైనికపురి	21-09-2024 3.30 PM
11	74214763	సనపతి శివ కుమార్	22-05-23	107000	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
12	75298775	MD అహద్ అబ్దుల్లా	29-05-24	530600	0365-మెహదీపట్నం-హైదరాబాద్	21-09-2024 3.30 PM
13	75252738	మహమ్మద్ ఫైసల్	17-05-24	330600	0365-మెహదీపట్నం-హైదరాబాద్	21-09-2024 3.30 PM
14	75348017	వసంత్ కుమార్ పుస్తే	15-06-24	2490000	0377-వెస్ట్ మారేడ్‌పల్లి	23-09-2024 3.30 PM
15	74165200	గంటే హరి	03-05-23	56200	0521-బంజారాహిల్స్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
16	74195237	గంటే హరి	15-05-23	24200	0521-బంజారాహిల్స్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
17	74552242	లుక్కు బ్రహ్మం	21-09-23	20000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
18	75250529	గంగ సునీల్ కుమార్	17-05-24	712000	0642- SR నగర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
19	75258535	గంగ సునీల్ కుమార్	18-05-24	101000	0642-SR నగర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
20	74539125	అంకాల తరుణ్	16-09-23	18700	0642-SR నగర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
21	75148907	తమ్ము శ్రీకాంత్	10-04-24	16000	0642-SR నగర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
22	73581046	సాగర్ తోకల	21-06-22	167000	0743-మంచిర్యాల	21-09-2024 3.30 PM
23	74232727	ఇస్లావత్ రాజు	29-05-23	145000	0743-మంచిర్యాల	21-09-2024 3.30 PM
24	74286771	మామిడాల రాజేందర్	14-06-23	111600	0743-మంచిర్యాల	21-09-2024 3.30 PM
25	74323587	రాముడి సతీష్	28-06-23	110000	0743-మంచిర్యాల	21-09-2024 3.30 PM
26	74269091	రోషిణి మోకా	08-06-23	165000	0813-సంగారెడ్డి	21-09-2024 3.30 PM
27	74780573	అస్మా సబిహా	21-12-23	630000	0864-కొత్తగూడెం	21-09-2024 3.30 PM
28	75208561	బానోత్ జయత్ రామ్	03-05-24	150000	0864-కొత్తగూడెం	21-09-2024 3.30 PM
29	73320758	జయత్ రామ్ బానోత్	23-11-21	134000	0864-కొత్తగూడెం	21-09-2024 3.30 PM
30	74852695	బానోత్ జయత్ రామ్	20-01-24	66000	0864-కొత్తగూడెం	21-09-2024 3.30 PM
31	74709571	యాటా రాజేందర్ రెడ్డి	28-11-23	517000	1021-మియాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
32	74149551	మహేష్ రెడ్డి మారెడ్డి	27-04-23	106500	1021-మియాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
33	73520821	బానోత్ వంశీ కృష్ణ	11-05-22	25000	1021-మియాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
34	74185702	ఎ ఎస్ నరసింహన్	11-05-23	350000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	21-09-2024 3.30 PM
35	75009324	జోగి రాధాకృష్ణ	13-02-24	159100	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	21-09-2024 3.30 PM
36	74645659	మహ్మదబ్దుల్ ఖదీర్ సాజిద్	31-10-23	708000	1031-రాజేంద్రనగర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
37	73530193	కె యమునా	19-05-22	267000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
38	73505422	వాసిరెడ్డి గిరిధర్	30-04-22	91000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
39	74388219	తునికి చైతన్య కుమార్	20-07-23	175300	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
40	74759529	మీర్ ముసెబ్ అలీ	14-12-23	502000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
41	74455262	సయ్యద్ అష్ఫాకర్ రెహమాన్	14-08-23	50000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
42	75238355	నథాల ప్రియాంక	14-05-24	79400	1627-అమీర్‌పేట్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
43	74415477	దుండిగళ్ల శ్రీనివాసరావు	31-Jul-23	156000	1628-విద్యానగర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
44	74282872	అరికిళ్ల లత	13-06-23	95000	1630-జగిత్యాల	21-09-2024 3.30 PM
45	74511766	నవీన్ కుమార్ దారా	06-09-23	62000	1636-నల్గొండ	21-09-2024 3.30 PM
46	74328434	చాంద్ పాషా	30-06-23	226000	1638-తాండూరు	21-09-2024 3.30 PM
47	75183252	భగన్నగారి రమాకాంత్ రెడ్డి	23-04-24	948000	1640-మేడ్చల్-మేడ్చల్	21-09-2024 3.30 PM
48	73354648	దుర్గారావు తమ్మిశెట్టి	20-12-21	110000	1642-కోదాడ	23-09-2024 3.30 PM
49	74327947	ఉషా గడ్డం	30-06-23	100000	1642-కోదాడ	23-09-2024 3.30 PM
50	73448551	ముత్తయ్య వంక	14-03-22	90000	1642-కోదాడ	23-09-2024 3.30 PM
51	74288232	హుస్సేన్ షేక్	15-06-23	68000	1642-కోదాడ	23-09-2024 3.30 PM
52	73737754	పాలేటి శ్రీను	30-09-22	146000	1990-హయత్‌నగర్-హయత్‌నగర్	23-09-2024 3.30 PM
53	74401570	నల్లాల సతీష్	25-07-23	36000	1990-హయత్‌నగర్-హయత్‌నగర్	23-09-2024 3.30 PM
54	74805096	జక్కుల మహేష్	03-01-24	214000	1995-బంజారా హిల్స్, రోడ్ నెం 14-హైదరాబాద్	24-09-2024 3.30 PM
55	74824344	కాకర్ల రవితేజ్	10-01-24	15500	1996-హైదర్‌గూడ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
56	74284971	మహమ్మద్ ముజఫర్ అలీ	14-06-23	490000	1998-విజయ్ నగర్ కాలనీ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
57	74230517	మంద ప్రవీణ్ కుమార్	26-05-23	96000	2007-కామరెడ్డి	21-09-2024 3.30 PM
58	74279900	అయిలి ప్రణీత్	13-06-23	371000	2019-కొండాపూర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
59	74353380	అయిలి ప్రణీత్	10-07-23	199900	2019-కొండాపూర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
60	453716007	మనుమాల వెంకటరావు	13-06-22	190000	2019-కొండాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
61	73140523	మనుమాల వెంకటరావు	22-07-21	51000	2019-కొండాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
62	73400863	మనుమాల వెంకటరావు	31-01-22	38000	2019-కొండాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
63	74322445	కార్తీక్ బి ఎన్	27-06-23	264000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	23-09-2024 3.30 PM
64	74329964	బోడపర్తి రవి	01-07-23	117000	2083-జూబ్లీ హిల్స్, రోడ్ నెం. 36-హైదరాబాద్	23-09-2024 3.30 PM
65	74279763	పెండ్యాల మహేందర్‌రెడ్డి	13-06-23	61000	2236-హుజూరాబాద్	23-09-2024 3.30 PM
66	74258254	సాయిరెడ్డి మారంపల్లి	05-Jun-23	165000	2293-ఆర్మూర్	23-09-2024 3.30 PM
67	73904737	బొల్లి వంశీకృష్ణ	31-12-22	110000	2296-భద్రాచలం	24-09-2024 3.30 PM
68	75044072	నాగెల్లి చిన్న సాయన్న	23-02-24	391000	2323-మెట్‌పల్లి	23-09-2024 3.30 PM
69	75243387	హైమావతి ఎం	16-05-24	478000	2390-మదీనగూడ-హైదరాబాద్	23-09-2024 3.30 PM
70	74399098	ఆర్ రాజేంద్ర ప్రసాద్	25-Jul-23	197900	2398-సనత్ నగర్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
71	74262829	మిడిమిళ్ల కొమురయ్య	06-06-23	139000	2423-పరకాల	23-09-2024 3.30 PM
72	74179830	తలకాయల జోసెఫ్ వినయ్‌కుమార్	09-05-23	30000	2479-పద్మారావు నగర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
73	74312568	సందా శ్రీపతి	23-06-23	82000	2530-కోరట్ల	23-09-2024 3.30 PM
74	74322366	ఎర్ల రమేష్	27-06-23	62000	2530-కోరట్ల	23-09-2024 3.30 PM
75	73637864	బుడగం పవన్ కుమార్	01-08-22	45000	2641-పాల్వంచ	24-09-2024 3.30 PM
76	74298124	ఎ నాగరాజు	19-06-23	25000	3052-అలంపూర్ చౌరస్తా	23-09-2024 3.30 PM
77	74287562	గద్దె రాకేష్	15-06-23	42000	3180-బాన్సువాడజ	21-09-2024 3.30 PM
78	74188028	సయ్యద్ హమీద్	11-05-23	120000	3611-మణికొండ-హైదరాబాద్	24-09-2024 3.30 PM
79	75159766	కునాల్ పంకజ్ బాగ్రీ	16-04-24	88500	3739-మాదాపూర్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
80	74476963	మేడికొండ ల్యూక్	22-08-23	81500	3860-బంజారా హిల్స్, రోడ్ నెం.14-హైదరాబాద్	23-09-2024 3.30 PM
81	74852768	చల్లా చెంచయ్య	20-01-24	33000	3947-జయభేరి ఎన్‌క్లేవ్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
82	75153202	బిజ్జం వెంకటసాయిసూర్య ప్రతాప్ రెడ్డి	12-04-24	25000	3947-జయభేరి ఎన్‌క్లేవ్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
83	73790474	మంగళి మహేష్	04-11-22	92000	3995-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	23-09-2024 3.30 PM
84	73421318	మాచినేని నికితా సరస్వతి	18-02-22	113000	4047-సత్తుపల్లె	24-09-2024 3.30 PM
85	75304675	రాగ్యారీ గాయత్రి	31-05-24	920000	4111-హస్తినాపురం-హైదరాబాద్	21-09-2024 3.30 PM
86	75252719	గడ్డం సాయికిరణ్	17-05-24	171300	4111-హస్తినాపురం-హైదరాబాద్	21-09-2024 3.30 PM
87	73578608	జి శ్రావణ్	20-06-22	651000	4125-అబిడ్స్-హైదరాబాద్	23-09-2024 3.30 PM
88	75038250	సైదారావు రెడ్డిబోయిన	21-02-24	65000	4146-గాంధీ చౌక్-ఖమ్మం	24-09-2024 3.30 PM
89	74548281	ఎ రమేష్	20-09-23	348000	4154-నాగోల్ రోడ్ LB నగర్ - హైదరాబాద్	21-09-2024 3.30 PM
90	74307801	తిప్పట్ల వెంకటేష్	22-06-23	44400	4170-హుస్నాబాద్-కరీంనగర్	24-09-2024 3.30 PM
91	74319237	సుభద్ర తాటికొండ	27-06-23	299000	4195-యూనివర్సిటీ రోడ్-వరంగల్	21-09-2024 3.30 PM
92	75252677	ఆశా పీరం	17-05-24	687800	4236-నారాయణగూడ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
93	74023820	విష్ణు ఓరుగంటి	27-02-23	370000	4262-రామంతపూర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
94	74582585	ఎం సతీష్	05-10-23	74000	4262-రామంతపూర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
95	74426142	వుళ్లూరు లక్ష్మణ్	03-08-23	64600	4262-రామంతపూర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
96	74629271	వుళ్లూరు లక్ష్మణ్	21-10-23	41000	4262-రామంతపూర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
97	73928896	వుళ్లూరు లక్ష్మణ్	12-01-23	17000	4262-రామంతపూర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
98	73782086	వుళ్లూరు లక్ష్మణ్	31-10-22	15400	4262-రామంతపూర్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
99	74469790	జక్కం శాస్త్రి	19-08-23	316000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
100	75348911	స్రవంతి కమ్మ	14-06-24	308400	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
101	75079939	మాదాసు శ్రీనివాస్ (నామినీ- మాదాసు సృజన)	11-03-24	282000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
102	75080015	మాదాసు శ్రీనివాస్ (నామినీ- మాదాసు సృజన)	11-03-24	138000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
103	75080062	మాదాసు శ్రీనివాస్ (నామినీ- మాదాసు సృజన)	11-03-24	121000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
104	74479844	చావా నరేంద్ర	23-08-23	62000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
105	73837890	నూకల దీపక్	29-11-22	51000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
106	73363364	చావా నరేంద్ర	28-12-21	47000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్-హైదరాబాద్	25-09-2024 3.30 PM
107	73106116	సంజయ్ కుమార్ ఎదురు	01-07-21	618965	4299-సన్‌సిటీ-హైదరాబాద్	24-09-2024 3.30 PM
108	75177914	మహమ్మద్ ఇబ్రహీం ఖలీల్	20-04-24	324200	4299-సన్‌సిటీ-హైదరాబాద్	24-09-2024 3.30 PM
109	75260466	దూదిపాల హేమలత	20-05-24	1766300	4338-రామ కృష్ణ పురం-హైదరాబాద్	21-09-2024 3.30 PM
110	73658777	భుక్య నరేష్	16-08-22	17000	4338-రామ కృష్ణ పురం-హైదరాబాద్	21-09-2024 3.30 PM
111	73698114	గండికోట వెంకటేశం	07-09-22	63000	4341-చౌటుప్పల్-నల్గొండ	21-09-2024 3.30 PM
112	74234737	కుక్కల నాగ సాయి	29-05-23	225000	4348-కళ్యాణ్ నగర్ హైదరాబాద్	23-09-2024 3.30 PM
113	74430828	కుక్కల నాగ సాయి	04-08-23	36000	4348-కళ్యాణ్ నగర్ హైదరాబాద్	23-09-2024 3.30 PM
114	74327115	కొండ్రెడ్డి వెంకటేష్	30-06-23	119000	4380-కల్వకుర్తి	24-09-2024 3.30 PM
115	75173379	బత్తుల రామ కృష్ణయాదవ్	19-04-24	130000	5061-గాయత్రి NGR-ఖర్మన్‌ఘాట్ -హైదరాబాద్	21-09-2024 3.30 PM
116	75170629	బత్తుల రామ కృష్ణయాదవ్	18-04-24	124600	5061-గాయత్రి NGR-ఖర్మన్‌ఘాట్ -హైదరాబాద్	21-09-2024 3.30 PM
117	74483148	గడమల్ల రమేష్	25-08-23	114000	5391-గండిపేట - హైదరాబాద్	24-09-2024 3.30 PM
118	73861973	రామకృష్ణ యార్లగడ్డ	12-12-22	120000	5457-జీరంగూడ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
119	74578412	సిహెచ్ శివప్రసాద్ గౌడ్	03-10-23	100400	5457-జీరంగూడ-హైదరాబాద్	21-09-2024 3.30 PM
120	74288055	చిందం శ్రీనివాస్	15-06-23	110000	5633-బోడుప్పల్ - హైదరాబాద్	24-09-2024 3.30 PM
121	75167072	విలాసాగరం నరేష్	18-04-24	419000	6145-వైరా	25-09-2024 3.30 PM
122	75160823	టి సాయి చంద్ర	17-04-24	30200	6950-ఎర్రగడ్డ- హైదరాబాద్	24-09-2024 3.30 PM
123	73723788	రోడ్ ఉమా రాణి	22-09-22	707000	7021-మసీదు బండ-హైదరాబాద్	24-09-2024 3.30 PM
124	74275529	బండి రాకేష్	12-06-23	85000	7625-మెట్‌పల్లి	23-09-2024 3.30 PM
125	74252344	బండి రాకేష్	03-06-23	50000	7625-మెట్‌పల్లి	23-09-2024 3.30 PM
126	75118017	వి శివ కుమార్	27-03-24	208000	8148-నల్లగండ్ల2- హైదరాబాద్	24-09-2024 3.30 PM
127	74441697	సయ్యద్ అష్ఫాకర్ రెహమాన్	08-08-23	250000	8332-కాంచన్ బాగ్- హైదరాబాద్	24-09-2024 3.30 PM
128	75077063	మహమ్మద్ ఖాజా రఫీయుద్దీన్	11-03-24	243000	8851-7 టోంబ్స్ రోడ్ టోలిచౌకి- హైదరాబాద్	24-09-2024 3.30 PM
129	74283007	జానయ్య మాచర్ల	13-06-23	67000	9018-నక్రేకల్	25-09-2024 3.30 PM
130	75077639	కానపురం రమేష్	11-03-24	815000	9182-ఖైరతాబాద్-హైదరాబాద్	24-09-2024 3.30 PM
131	74351614	జన్ను దీపక్	10-07-23	44600	9395-టోలిచౌకి- హైదరాబాద్	24-09-2024 3.30 PM
132	74737200	వంశీ కృష్ణ జంపాల	07-12-23	75000	9611-కాప్రా సర్కిల్-హైదరాబాద్	21-09-2024 3.30 PM
133	74722745	అల్లం దేవేంద్ర నాథ్	02-12-23	108000	9634-HT రోడ్-పెట్‌బషీరాబాద్ - హైదరాబాద్	25-09-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 12-09-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్